



# కాంగ్రెస్ పార్టీని అజేయంగా నిలుపుదాం

❑ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 : టిఆర్ఎస్ కకావికలం, అపార్టీ ఒకటా రెండా ఎన్ని ముక్కలు అవుతుందో తెలియని పరిస్థితి గ్రామ, మండల స్థాయిలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరుతున్న వారిని ఉద్యమంలా చేర్చుకోండి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి అంత కలిసి పని చేద్దాం.. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి అవసరం ఎన్నికల ముందు పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవి ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పిసిసి అధ్యక్షుడు చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ అండగా ఉంటుంది ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక కేవలం సంక్షేమ కార్యక్రమాలకు 99, 529 వేల కోట్లు ఖర్చు పెట్టాం ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ పూర్తి చేస్తాం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అందించేందుకు సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తాం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని టిఆర్ఎస్ పెట్టింది, 42 శాతం రిజర్వేషన్ బిల్లును బిజెపి రాష్ట్రపతి దగ్గర ఆపింది ఈ విషయంలో బిజెపి బీఆర్ఎస్ ఇద్దరి కుట్ర దాగి ఉంది కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కవితమ్మ స్పష్టంగా చెప్పింది బి ఆర్ ఎస్ చేసిన తప్పిదాలు, మనం చేసిన మంచి పనులతో బి ఆర్ ఎస్ పార్టీ కకా వికలం అవుతుంది, టిఆర్ఎస్ పార్టీ ఒకటా? రెండా? ఎన్ని ముక్కలు అవుతుందో తెలియని పరిస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్లో పిసిసి విస్తృత సమావేశంలో ప్రసంగించారు. టిఆర్ఎస్ ను అధికారం నుంచి తొలగించడం సాధ్యం కాదు అన్నారు కానీ కాంగ్రెస్ కార్యకర్తలు చేసి చూపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఇందిరమ్మ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం నలుమూలల గ్రామస్థాయి, మండల స్థాయి నుంచి వస్తున్న వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలను ఒక ఉద్యమంలా పార్టీలోకి ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం పార్టీ నేతలకు సూచించారు. పిసిసి అధ్యక్షునిగా ఏడాది పదవీకాలం పూర్తి చేసుకున్న మహేష్ కుమార్ గౌడ్ కు అభినందనలు, సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ సభ్యులు పిసిసి అధ్యక్షునికి అభినందనలు తెలపాలని నాకు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అజయంగా నిలిపేందుకు పిసిసి అధ్యక్షుడు చేసే ప్రతి పనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ అండగా ఉంటుందని తెలిపారు. లక్షలాదిమందినీ కలుపుకొని కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన కఠోర శ్రమతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పాలన చేస్తుందని తెలిపారు. ఇంట్లో దోపిడీ దొంగలు పడి పెద్ద ఎత్తున దోచుకుపోతే ఆ ఇంటి పరిస్థితి ఎలా ఉంటుందో టిఆర్ఎస్ పరిపాలన తర్వాత ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆ విధంగా ఉందని, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఓవైపు పాలన మరోవైపు ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దశాబ్ద కాలంగా ఆరాటపడిన పేదల కోసం మొదటి దశలో నియోజకవర్గానికి 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇళ్ళు 22,500 కోట్లతో నిర్మిస్తున్నాం ఇది చరిత్రలో లిఖించదగిన అంశం అన్నారు. ప్రతినెలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం, రెండు లక్షల రుణమాఫీ కింద మొదటి మూడు నెలల్లోనే 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకుల్లో జమ చేశాం అన్నారు, తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేశాము, రైతులకు ఇన్సూరెన్స్, సన్న బియ్యానికి క్వింటాలకు 500 చొప్పున బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని పేదలకు ఏడాదికి 12,000 సమ చేస్తున్నామని తెలిపారు. అధికారం చేపట్టిన గంటలోపే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం ఇప్పటివరకు 200 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదు అయ్యాయి మహిళల పక్షాన ప్రభుత్వం ఆర్టీసీకి ?7,000 కోట్లు చెల్లించింది, రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నాం ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఏడాదికి 12,500 కోట్లు సబ్సిడీ విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచి ప్రతి నెల బిల్లులు చెల్లిస్తున్నాం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద మొదటి సంవత్సరం 21 వేల 600 కోట్లు చెల్లించాం. ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన పథకాలు ఆ పథకాలు రాష్ట్రంలోని ఎన్ని ఇళ్లకు చేరాయి, వాటి ద్వారా ఎంత మంది లబ్ధి పొందారు పూర్తి వివరాలను నియోజకవర్గాల వారిగా అందజేస్తాం కాంగ్రెస్ నేతలు ఈ విషయాలను ఇంటింటికి ప్రచారం చేయాలి అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు కేవలం సంక్షేమ కార్యక్రమాల కోసమే 99,529 కోట్లు ఖర్చు చేశాం. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం అన్నారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో 16 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు. అధికారంలోకి రాగానే మన నాయకుడు రాహుల్ గాంధీ కులం గణన చేస్తామని హామీ ఇచ్చారు ఆ మేరకు అధికారంలోకి రాగానే పని ప్రారంభించామని తెలిపారు. శాస్త్రీయంగా కుల గణన చేపట్టాం, బీసీలకు ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదింపజేసి గవర్నర్కు పంపాం అన్నారు. స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండవద్దని బిఆర్ఎస్ నిబంధన పెట్టింది, ఇందిరమ్మ ప్రభుత్వం 42 శాతంరిజర్వేషన్ బిల్లులకు సంబంధించి ఆమోదించి పంపితే అవి రాష్ట్రపతి వద్ద బిజెపి పెండింగ్ లో పెట్టింది బీసీలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో బీఆర్ఎస్ బిజెపి ఇద్దరి కుట్ర దాగి ఉందని డిప్యూటీ సీఎం ఆరోపించారు.అన్ని సవాళ్లను ఎదుర్కొని బీసీలకు న్యాయం చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చట్టబద్ధంగా ముందుకు వెళుతుంది అన్నారు. తెలంగాణ అంటే నగర రాజ్యం హైదరాబాద్ మహానగరం అభివృద్ధికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు. హైదరాబాద్ సమీపంలోని జిల్లాలను కలుపుతూ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం 30 వేల ఉద్యోగాలు ప్రాసెస్ లో ఉన్నాయి ఇవి కాకుండా ప్రైవేట్ రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ జరుగుతుందని వివరించారు.




# నవభూమి హైదరాబాద్

09 సెప్టెంబర్,2025 మంగళవారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in


# యూరియా పంపిణీకి పకడ్బందీ చర్యలు






హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 : క్యూ లైన్స్ తోపులాటలు లేకుండా అదనంగా రైతు వేదికల వద్ద కూడా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు యూరియా పంపిణీలో క్యూ లైన్స్ లాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.గత కొద్ది రోజులుగా యూరియా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతు వేదికల వద్ద కూడా యూరియా పంపిణీ చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 500 రైతు వేదికల వద్ద రైతు వేదికల వద్ద యూరియా అమ్మకాలు జరిపేందుకు వీలుగా రెండు రోజుల వ్యవధిలో 500 %పూూా% మిషన్లు తెప్పించి, సిబ్బందికి శిక్షణ ఇప్పించి యూరియా అమ్మకాలు చేపట్టడం జరిగింది. రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి క్యూ లైన్లు లేకుండా తోపులాటలు లేకుండా యూరియా పంపిణీ సజావుగా సాగింది .యూరియా పంపిణీ పై మంత్రి తుమ్మల ఆదేశాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ మొదటి రోజు ఎలాంటి ఆందోళనలు లేకుండా సజావుగా సాగుతుండటంతో అదే పద్ధతిలో పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జియో పొలిటిక్స్ వల్ల యూరియా ఇంపోర్ట్ లేకపోవడం ,దేశీయంగా ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేకపోవటం వల్ల తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆగస్ట్ లో అదనంగా నలభై వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నామని ఇక మీదట ప్రతి రోజు పది వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీలు సరఫరా చేసేలా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తో యూరియా సరఫరా మెరుగు పడిందని మంత్రి తుమ్మల తెలిపారు.కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రైతులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేశారు

# సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్

❑ చర్లపల్లిలో 12 వేల కోట్ల డ్రగ్స్ తయారీలో నీకు ముడుపులు ముట్టాయా? -కేటీఆర్



హైదరాబాద్-నవభూమి: సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి హోంమంత్రి శాఖ, ఈగల్ టీం, హైడ్రా టీం ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. మీరంతా ముడుపులు తీసుకోవడంలో బిజీగా ఉన్నారా అని మండిపడ్డారు.

## గద్దర్ అన్న జీవకణం ఆడియోను విడుదల చేసిన డాక్టర్ వెన్నెల





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** గద్దర్ అన్న జీవకణం అని ఆడియో సాంగ్ ను జూబ్లీహిల్స్ లోని సారధి ఆఫీసులో సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల రిలీజ్ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ పేద ప్రజల కోసం గద్దర్ ఎప్పుడు పోరాడే వారిని తెలిపారు ఎస్పాల్ మాట్లాడుతూ గద్దర్ సాహిత్యం వైపు విప్లవం వైపు ఎప్పుడు పోరాడుతూ ఉండేవారని తెలిపారు రచన జిమ్ రాజు చేయగా సంగీత దర్శకుడు కొండి సారంగపాణి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కల్వకుంట్ల,గంగుల,గుంటకండ్ల తదితర ప్రముఖులతో కలిసి అల్లు కనక రత్నానికి నివాళులు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామా రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు స్వర్గీయ అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, మెగాస్టార్ చిరంజీవి అత్త,ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వతేదీన మృతి చెందగా,దిశదిన కర్మకాండ జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది.ఈ కార్యానికి బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.దివంగత కనకరత్నం కుమారుడు అరవింద్,మనవళు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం

- టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇన్‌ఛార్జ్ బండి రమేష్
- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గానికి పదవులు, నిధులు కేటాయించాలని సూచన
- కనీసం నాలుగైదు డైరెక్టర్ పదవులు కేటాయించాలని బండి విన్నపం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8 :** పార్టీ నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇన్‌ఛార్జ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ గారు పేర్కొన్నారు. సోమవారం గాంధీభవన్లో ఏఐసిసి ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. జనాభా ప్రాతిపదికన తమ నియోజకవర్గానికి పదవులు, నిధులు కేటాయించాలని కోరారు. పార్టీ అధిష్టానం ప్రకటించిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ మరియు ఓట్ చోర్, ఓంటి కార్యక్రమాలను స్థానిక ప్రజలతో కలిసి విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. అలాగే, తమ నియోజకవర్గానికి కనీసం నాలుగైదు డైరెక్టర్ పదవులు కేటాయించాలని సూచించారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్ని రకాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తామని బండి రమేష్ హామీ ఇచ్చారు.

# గండిపేట వద్ద గోదావరి ఫేజ్ 2, 3 శంకుస్థాపన కార్యక్రమం

- మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గోదావరి, కృష్ణా, మంజీరా జలాలను ఇక్కడికి తీసుకొచ్చింది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైంది. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జంటనగర వాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ఇదే మార్పునకు సంకేతం. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నాం. భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. నగరవాసులకు అంతర్జాతీయ జీవన ప్రమాణాలను అందించాలన్నదే మా సంకల్పం.










# గన్‌బజార్ ప్రభుత్వ హైస్కూల్లో ఉపాధ్యాయులకు సన్మానం

- బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8:** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గన్‌బజార్ జిల్లా పరిషత్ పాఠశాల రసూల్‌పురా వార్డు 2లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ దేవల్‌పల్లి శ్రీనివాస్ శ్యాంరెడ్డి వహాబ్ భాయ్ అమీర్ భాయ్ హెడ్ మాస్టర్ ప్రవీణ్,లు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. రంగనాథ్ కుమార్, ఉపాధ్యాయుల పేర్లు ప్రేమిలా రజియా బేగం సాయిప్రకాష్ శ్రీలక్ష్మి సంతోష్ కుమార్మాధవివరలక్ష్మి రాధికలు ఉన్నారు



# సిసి కెమెరాల ఏర్పాటుపై నిర్లక్ష్యం ఎందుకు?

## మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి



**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన సిసి కెమెరాల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే సిసి కెమెరాల కోసం ఇరవై అయిదు లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల వాటికి ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పోయిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే నిధులు విడుదల ఆలస్యం అవుతోందని ఆయన మున్సిపల్ అధికారుల తీరుపై మహేందర్ రెడ్డి మండిపడ్డారు. కమీషనర్లు మారుతున్నారు తప్ప వారి పనితీరు మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నా, పోలీసులు త్వరితగతిన కేసులు పరిష్కారం చేయాలన్నా సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# దివంగత మహానటుడు అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకత్తమ్మ దశదినకర్మలో పాల్గొని అల్లు అర్జున్‌ను పరామర్శించిన గడ్డం రవికుమార్



**ఉప్పల్, నవభూమి-** జూబ్లీహిల్స్ జెఆర్ సి లో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృ మూర్తి, దివంగత మహానటుడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నమ్మ దశదినకర్మలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను తెలంగాణ రాష్ట్ర యువ కాపు నాడు అధ్యక్షుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అల్లు కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె కుటుంబానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మడాపురం రాజు గౌడ్ అల్లు అర్జున్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లు కనక రత్నమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# నేడు జిల్లా ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) నూతన కమిటీ ఎన్నిక సమావేశం



**మేడ్చల్ సెప్టెంబర్ 08,(నవభూమి న్యూస్):** మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) సమావేశాన్ని ఈనెల 9వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఏఎస్ రావునగర్‌లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచనరీ భవన్‌లో ఏర్పాటు చేసినట్లు సీనియర్ నాయకులు మెరుగు చంద్రమోహన్ తెలిపారు. యూనియన్లకు అతీతంగా ఏర్పాటు చేస్తున్న ప్రెస్ క్లబ్ లో మేడ్చల్ జిల్లా స్థాయి పాత్రికేయ మిత్రులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

# కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన సేవలు

- కంటోన్మెంట్ వాణి కార్యక్రమం
- బోయినపల్లి ఇండోర్ స్టేడియంలో సెప్టెంబర్ 10న ప్రారంభం
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రకటన







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8:** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి బోయిన్ పల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ లో ఈనెల 10 వ తేదీ బుధవారం నాడు ఏర్పాటు చేస్తున్న "కంటోన్మెంట్ వాణి" కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు . సోమవారం.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ఈ "కంటోన్మెంట్ వాణి" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇంజనీరింగ్ ,పోలీస్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ , హెల్త్ డిపార్ట్మెంట్స్ అధికారులు, కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మరియు కంటోన్మెంట్ బోర్డు లోని అన్ని డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొంటున్నారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం సులువు అవుతుందని, కావున కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా

# సమ్మక్క, సారలమ్మ ఆలయ ఆధునీకరణ

- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :-** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేపడతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ఆధునీకరణను చేపడుతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ పనులను ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభించి జనవరి మొదటి వారంలోగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని, మూడు నెలల వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ఆదేశించారని తెలిపారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన పటాన్‌చెరు మండల స్థాయి పాఠశాల గేమ్స్

- పాఠశాల స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఫెడరేషన్ క్రీడోత్సవాలు
- రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల నిర్వహణకు కసరత్తు



**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి -** పాఠశాల స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పటాన్ చెరు మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్ 14, అండర్ 17 కోకో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు కేంద్రంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం నుండి జిల్లా స్థాయిలో పోటీ పడే క్రీడాకారులకు ట్రాక్ సూట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి నాగేశ్వర్ రావు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

- నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు
- సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం
- 25 ఏళ్లుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం
- మత్తు పదార్థాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ప్రథమ ప్రాధాన్యత
- భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది
- పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- 100 మంది ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం








**హైదరాబాద్ – నవభూమి ప్రతినిధి–** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన అభినంది..పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..

ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. తన తండ్రి ఒక ఉపాధ్యాయుడని.. సమాజంలో ఒక విద్యార్థి పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు.

ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రతి నెల సైబర్ క్రైమ్ లు ఎక్కువ సంఖ్యలో నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకుల ఓటీపీలు, డిజిటల్ అరెస్టులు, స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాలు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరైనా ఇలాంటి పేర్లతో ఫోన్లు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుండి పటాన్ చెరులో పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.

గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. అనంతరం పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు పారితోషకాన్ని అందించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, మాజీ జెడ్పిటిసి లు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్,, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్, ఎంఈఓ లు పీపీ రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేగులకుంట చెరువును రక్షించండి

- అభివృద్ధి పేరుతో విస్తీర్ణం కుదింపుకు కుట్రలు
- అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోండి
- 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి






**శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి, సెప్టెంబర్ 8:** చెరువుల అభివృద్ధి పేరుతో విస్తీర్ణం తగ్గించడానికి కుట్రలు జరుగుతున్నాయని జనం కోసం వ్యవస్థాపక అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. దీప్తిశ్రీ నగర్ లోని హాఫీజ్ పేట సర్వే నెంబర్ 151లో ఉన్న రేగులకుంట చెరువును రక్షించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.శశిరేఖలకు సోమవారం ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారులు అడ్డదారిలో అనుమతులు తీసుకొని చెరువు స్థలంలో అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారని తెలిపారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో అవినీతి అధికారులు చెరువులు, పార్కులు వంటి ప్రజా ఆస్తులపై విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. చెరువు స్థలంలో భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చారని రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం ఫైల్ నంబర్ డి/1682/2020 ద్వారా ధ్రువీకరించిన ఆధారాలను జడ్సీకి అందజేశారు. చెరువు స్థలంలో ఇచ్చిన అన్ని అనుమతులను రద్దు చేయాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని, చెరువును పూర్వ స్థితిలో పునరుద్ధరించాలని, బాధ్యులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్
- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధితో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచింది
- కర్ణాటక, హర్యానాలను అధిగమించి రికార్డు సాధించింది
- వార్షిక రుణ ప్రణాళికలో మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించడం అభినందనీయం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు, ఇవ్వండి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుంది. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట 30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వండి, ఆస్తుల తాకట్టు, ఫిక్స్డ్ డిపాజిట్లు చేయండి అంటూ రైతులను ఒత్తిడి చేయవద్దు. బ్యాంకర్లు మానవి కోణంలో ఆలోచించాలి మన తెలంగాణ రాష్ట్రము దేశంలో తలసరి ఆదాయంలో (ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో) అగ్రస్థానంలో నిలిచింది, కర్ణాటక, హర్యానాలను అధిగమించి, ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందని అన్నారు. వ్యవసాయం పరిశ్రమలు, సేవా రంగం స్థిరమైన వృద్ధితో మొత్తంగా తెలంగాణ భారతదేశంలో అత్యంత చురుకైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మనమందరం దీని నుంచి ప్రేరణ పొంది, మన ప్రజల సమగ్ర సంక్షేమం కోసం మరింత కృషికి ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. తెలంగాణ రైసింగ్ లో బ్యాంకర్ల పాత్ర ఉంది ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందనీ తెలిపారు. ప్రాధాన్య రంగంలో ఏసిపి(వార్షిక కరుణ ప్రణాళిక) రుణ లక్ష్యాలలో మొదటి త్రైమాసికంలోనే 33.64 శాతం సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నిరంతరం అధిక సిడి రేషియోను కొనసాగించడం గర్వకారణం. ఈ త్రైమాసికంలో ఇది 126.50 శాతం గా ఉంది. తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటి. పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల్లో బలమైన వృద్ధితో పాటు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను మన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించి, పలు పథకాలను అమలు చేస్తోంది, అర్హులైన రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, కొన్ని పంటలకు బోనస్, ప్రధాన-మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటివి ఉన్నాయి. వీటి ఫలితంగా వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా పెరుగుతోంది అన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టి సి ఎల్ డబ్ల్యూ-2024 పథకం కింద అర్హులైన వారికి రుణ మాఫీని తక్కువ సమయంలోనే అమలు చేసి చరిత్ర సృష్టించాం అని తెలిపారు. వీటిలో గణనీయ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు పునరుద్ధరించి, రైతులకు నిధులు విడుదల చేసాం అన్నారు. పంట ఉత్పత్తి, ముఖ్యంగా వరి ఉత్పత్తి పెరగడంతో, తెలంగాణ ఎఫ్ సి ఐ కి వరి సరఫరా చేసే ప్రధాన రాష్ట్రాలలో ఒకటిగా ఎదుగుతోందనీ వివరించారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోంది, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు, ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాంకులు మరింత రుణ సహాయం అది చాలా అన్నారు. వ్యాపారానికి అనుకూలమైన, సృజనాత్మక విధానాలు మరియు ప్రభుత్వ చొరవల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి, పరిశ్రమల వృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ఇటీవల హైటెక్స్ లో రోడ్‌షో నిర్వహించాం. హెచ్ ఏ ఎంప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో 13,000 కి.మీ. అంతర్గత రహదారుల నిర్మాణానికి ఇది ప్రారంభం. ఇది రాష్ట్రానికి మరింత మౌలిక వసతులు అందించి, కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. ఈ ప్రాజెక్ట్ లో బ్యాంకులు చురుకుగా పాల్గొనాలని కోరుతున్నాం. ఎమ్మెస్ ఎం ఇ రంగం రాష్ట్రంలో అత్యధిక ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలలో ఒకటి. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ఈ రంగంలో 33.42 శాతంఏ సి పి రుణ లక్ష్యాలు సాధించడం అభినందనీయ విషయం. ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నందున, బ్యాంకులు మరింత దృష్టి పెట్టి, (క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రోస్మాల్ ఎంటర్ప్రైజెస్) కవరేజ్ మరియు వర్కింగ్ క్యాపిటల్ రుణాలను పెంచాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుంది. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట 30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు. ప్రభుత్వ ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని రైతులకు సకాలంలో, పెద్ద ఎత్తున బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధి కోసం బ్యాంకులు మరింత ప్రాధాన్యత ఇవ్వాలి, రాష్ట్రంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఖర్చు చేస్తుంది, ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆశిస్తున్న యువకుల పట్ల బ్యాంకర్లు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి అన్నారు. వ్యవసాయ రుణాలు ఇచ్చే విషయంలో యాంకర్లు మానవి కోణంలో ఆలోచన చేయాలి అన్నారు. అంతే తప్ప రుణం కావాలంటే ఆస్తులు తాకట్టు పెట్టాలి, బ్యాంకుల్లో డబ్బులు డిపాజిట్ చేయాలని బ్యాంకర్లు ఒత్తిడి చేయడం సరైనది కాదని డిప్యూటీ సీఎం అన్నారు. ఇది సమాజ సమగ్ర అభివృద్ధికి అవసరం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక చేరిక లో బ్యాంకులు నిరంతరం అవసరమైన వారికి సేవలు అందిస్తున్నాయి. ఖాతాలు ప్రారంభించడం, సామాజిక భద్రత మరియు బీమా పథకాల కింద లబ్ధిదారులందరినీ కవర్ చేయడంలో పూర్తి సంతృప్తి వచ్చేలా కొనసాగించాలి అన్నారు. బ్యాంకింగ్ రంగం ఆర్థిక సాధికారత, ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు అభినందిస్తూ, భాగస్వాములందరి మధ్య మరింత బలమైన సహకారం అవసరం. కలిసికట్టుగా, మనం తెలంగాణలో సమగ్ర, సాంకేతిక ఆధారిత, సుస్థిర బ్యాంకింగ్ వైపు ముందుకు సాగుదాం అన్నారు. ఈ త్రైమాసిక సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు హృదయపూర్వక అభినందనలు డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఓల్డ్ అల్వాల్ లక్ష్మీ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8 :** శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్ లో కాలనీలో రోడ్డు సరియైన విధంగా లేక చాలా ఇబ్బందులకు గురి అగుచున్నాము గత సంవత్సరమే సిసి రోడ్డు నిర్మాణమునకు వినతి పత్రం సమర్పించా మని కాలనీ వాసులు ప్రజావాణిలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కు మెమొరండమ్ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. గతంలో డ్రైనేజ్ లైన్ పనులు నిర్మాణమునకు ఉన్నందున బ్రేక్ చేసుకుని ప్రస్తుతం డ్రైనేజీలను మైనంపల్లి హనుమంతరావు సహకారముచే అధికారులు సహకరించి పూర్తి చేసినారు మైనంపల్లి హనుమంతరావు మరియు సహకరించి పూర్తిచేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ప్రస్తుతము సిసి రోడ్‌ను మంజూరీ చేయగలరని జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రజా పాలనలో భాగంగా కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వరరావు నారాయణ సీతారామయ్య వినతి పత్రమును అందజేసిరి . కావున పై అధికారులకు పంపి వెంటనే మంజూరీ చేయించగలరని కోరుచున్నాము

## ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలపై జాతీయ మాల మహానాడు ముట్టడి

- తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించిన మాల మహానాడు నేతలు
- జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం





**కీసర, సెప్టెంబర్ 08,(నవభూమి న్యూస్):** జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాలసారం సోమవారం మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లా పరిధిలోనీ మేడ్చల్, మల్కాజ్ గిరి నియోజకవర్గల ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించడం జరిగింది. అనంతరం జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గుజ్జుక పరశు రాం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని, అలాగే రోస్టర్ పాయింట్లు 22 నుంచి 16 పాయింట్ కు తగ్గించాలని, వెంటనే జీవో 99 ను సవరించాలని డిమాండ్ చేస్తూ.. భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా గుణపాఠం తప్పదని హెచ్చరిస్తూ, వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు, ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, దమ్మాయిగూడ మున్సిపల్ మాల మహానాడు అధ్యక్షులు అరిగి నాగరాజు,మోతె రాజేంద్ర ప్రసాద్, కోలాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో దారుణ హత్య









**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి -** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని కెబిఆర్ కాలనీలో నివాసముంటున్న టి.జయప్రకాష్(22) అనే యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఇంటి ముందు మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయారు.బొల్లారం ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించినట్టు తెలిపారు. బొల్లారం కేబీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీను రాధ దంపతుల కుమారుడు జయప్రకాష్ 22 భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడని,ఆదివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఫ్రెండ్ తో కలిసి బయటకు వెళ్ళుతున్నాను అని తన కొడుకు చెప్పి వెళ్లాడని తన తల్లి రాధ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు. ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందం క్షుణ్ణంగా పరిశీలించారు.ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డితో పాటు సంఘటనా స్థలాన్ని పటాన్ చెరు డిఎస్పీ ప్రభాకర్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేంద్ర రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించారు.మేస్త్రి పనులు చేస్తూ బతుకుతున్న తమకు ఎవరితో ఎలాంటి విభేదాలు లేవని, ఎందుకు తన కొడుకును హత్య చేసారో పోలీసులు త్వరగా తేల్చాలని ఆమె వేడుకుంటుంది. మృతుడు జయప్రకాష్‌ది ప్రకాశం జిల్లా సింగరాయకొండ కందుకూరు డివిజన్ కల్కికాయ గ్రామానికి చెందిన వ్యక్తి.మృత దేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవిందర్ రెడ్డి తెలిపారు.

## సెప్టెంబర్ 12న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా, 100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబరు 8:** ఉస్మానియా యూనివర్సిటీ లోనిలి లిఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్‌లి లిఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్నలి ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారులి లిడీ ఫారసీలి, లిబీ ఫార్మసీలి, లిఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 35 లిసంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశంలి లికల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ఒక ప్రకటనలో తెలియజేసిందిలి. లిరూ.12,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు . రఘుపతి, ఫోన్ నెంబర్. 8247656356)ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,వద్ద నేరుగా సెప్టెంబర్ 12 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

## మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్న సీఎం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేసిన సీఎం అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన సీఎం ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాళోజీ కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లికృష్ణా రావు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** తెలంగాణ సాహిత్య ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన పద్మభూషణ్ కాళోజి నారాయణరావు రచించిన కథల పుస్తకాన్ని సోమవారం డా.బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాళోజి సాహిత్యానికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. నా గొడవ అనే పుస్తకంలో ఆయన రాసిన కవిత్వమే కాకుండా సాహిత్యం లోని అనేక అంశాలను ఆయన స్పృశించారని, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషి కూడా గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో శుభ సూచకమని, ఇంతటి గొప్ప సాహిత్యవేత 111వ జన్మదిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కథల పుస్తకాన్ని తీసుకురావడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా



చారి, కవి యాకుబ్, ఈమని శివనాగిరెడ్డి, ముచ్చర్ల దినకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కంప్రెసర్ ఆపరేటర్ మృతి

■ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 8:** విద్యుదాఘాతానికి గురై కంప్రెసర్ ఆపరేటర్ మృతి చెందాడు. సెల్లార్ లో బండరాయిని బ్లాస్టింగ్ చేయడం కోసం డ్రిల్లింగ్ చేయడానికి వచ్చి మృత్యువాతపడ్డాడు. కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మియాపూర్ పోలీసులు ఆసుపత్రి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా నాగారం గ్రామానికి చెందిన ఓర్సు శ్రీనివాస్ 40 భార్యా పిల్లలతో కలిసి సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం ప్రాంతంలో నివసిస్తున్నాడు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో అపార్ట్మెంట్ నిర్మాణం కోసం సెల్లార్ తవ్వకం చేపట్టారు. సెల్లార్లో ఏర్పడిన బండ రాళ్లను కెమికల్ బ్లాస్టింగ్ చేయడం కోసం సోమవారం తన ట్రాక్టర్ కంప్రెసర్ తో రంధ్రాలు వేశాడు మధ్యాహ్నం భోజన సమయంలో సెల్లార్ నీటిలో చేతులు శుభ్రం చేసుకుంటున్నా అకస్మాత్తుగా



విద్యుత్ శాఖ తగిలి పడిపోయాడు తోటి కార్మికులు వెంటనే మైత్రి నగర్ లోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు దృవీకరించారు. యజమాని చనిపోవడంతో తాము రోడ్డున పడ్డామని భార్య జయలక్ష్మి కన్నీటి పర్యంతమైంది. రెండేళ్ల క్రితం కూతురు త్రివేణి వివాహం చేయగా, కొడుకు సందీప్ ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు.

ఆసుపత్రి వద్దకు చేరుకున్న సిపిఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్, సీనియర్ నాయకుడు ఆర్.బిక్షపతి, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు యాదయ్య, తదితరులు మృతుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రాణహిత-చేవెళ్ల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- తుమ్మడి హట్టి దగ్గర బ్యారేజ్ నిర్మాణానికి ప్రణాళికలు
- సమ్మక్క-సారక్క ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరిగేలా ప్రతిపాదనలు
- టిఏసి క్లియరెన్స్‌కు సిఫారసు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తికి ప్రాధాన్యత
- ప్రాజెక్టుల భూసేకరణలో జాప్యం వలదు
- దేవాదుల ప్రాజెక్టు ప్యాకేజ్-3-6 పనులను పర్యవేక్షించండి
- పూడికతీత పనులను త్వరితగతిన ప్రారంభించండి
- పూడికతీతతో రాష్ట్ర ప్రభుత్వానికి 4 వేల కోట్ల పైచిలుకు ఆదాయం
- హెలిబోర్న్ సర్వేకు 2 హెలికాప్టర్లు సిద్ధం
- 3 దశాబ్దాల మీదట నీటిపారుదల శాఖలో పదోన్నతులు
- పదోన్నతులు పొందిన వారికి 14 న జలసౌధలో అభినందన సభ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వచ్చే డిసెంబర్ నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న దరిమిలా రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. సోమవారం రోజున నీటిపారుదల శాఖా ప్రధాన కార్యాలయం జలసౌధ లో జరిగిన నీటిపారుదల శాఖా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని రాష్ట్రం లోని ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఆర్%ఒ%ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్ సి.యి లు మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విజయ బాస్కర్ రెడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదలు పెట్టిం చేవెళ్ల-ప్రాణహితను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయల్సిన ప్రాజెక్టులలో సమ్మక్క- సారక్క ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.అందులో భాగంగా ఈ నెల 23 న ఢిల్లీ లో కేంద్ర జలవనరుల సంఘం సమావేశానికి హాజరై ఆ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులతో పాటు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ నుండి అనుమతి తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అదే విదంగా ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వంతో చర్చించి అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. సీతారాం సాగర్,మోడికుంట వాగు,చనాకా/కొరాట డిస్ట్రిబ్యూటరీ సిస్టంతో పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మణాలకు కావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల చేసే విదంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపాలన్నారు.
కృష్ణా జలాల వివిధ ట్రిబ్యునల్ విషయమై సుప్రీంకోర్టులో ఈ నెల 23-25 న వాదనలు ఉన్నందున అంతకు ముందే సుప్రీంకోర్టు న్యాయవాది సి.ఎస్.వైద్యనాథ్ తో చర్చలు జరగనున్నాయన్నారు. జాతీయ డ్యామ్ ల పరిరక్షణ సంస్థ చేసిన సూచనలకు అనుగుణంగా మెడిగడ్డ,అన్నారం,సుందిళ్ళ బ్యారేజ్ లను పునరుద్ధరణ ఉంటుందన్నారు.బ్యారేజ్ లను పునరుద్ధరించడంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతతో ఉందని అయితే సూచనాలకనుగుణంగా పనులు ముందుకు సాగుతాయని ఆయన స్పష్టం చేశారు.అయితే అదే సమయంలో %× ××% వంటి సంస్థలతో నిర్మాణానికి సంబంధించిన అంశాలను పరీక్షించేలా చర్యలు తీసుకోవడంతో పాటు వరదలు తగ్గిన వెంటనే పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించు కోవలన్నారు.వచ్చే సంవత్సరం వానాకాలం లోపు పనులు పూర్తి చేయాలన్నారు.
అన్నింటికీ మించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పెండింగ్ లో ఉన్నభూసేకరణ, పునరావాసంతో పాటు అటవిశాఖా అనుమతుల వంటి ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలన్నారు.కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అదే విదంగా డిండి,ఎస్.ఎల్.బి.సి,పెండ్లి పాకల,నక్కలగండి ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు బ్రిడ్జిపై రోజు రోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయంగా బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి అక్కడి ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.
వచ్చే మంత్రివర్గ సమావేశానికి ముందే దేవాదుల ప్యాకేజ్3,6 పనుల పురోగతి పై నివేదిక సమర్పించాలని ఆయన చెప్పారు. యావత్ భారత దేశంలో తెలంగాణా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా చేపట్టిన రిజర్వాయర్ లలో పూడిక తీత పనులపై పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఇప్పటికే మిడ్ మానేరు,కడెం రిజర్వావాయర్ లలో మొదలుపెట్టామని ప్రస్తుతం జూరాల,నాగార్జున సాగర్,ఎస్.ఆర్.ఎస్.పి నిజాం సాగర్,హుస్సేన్ సాగర్ తదితర ప్రాజెక్టులలో పూడిక తీత పనులు ప్రారంభించ బోతున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పుడు చేపట్టిన పూడిక తీత పనుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 500 కోట్ల రాబడి ఉంటుందని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించినట్లయిటే ప్రభుత్వానికి 3000 కోట్ల నుండి 4000 కోట్ల వరకు రాబడి వస్తుందన్నారు. అన్నింటికీ మించి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్దరణకు గాను నిర్వహించ తలబెట్టిన హెలిబోర్న్ సర్వేకు రెండు హెలికాప్టర్లు సిద్ధంగా ఉన్నాయాన్నారు.ఎస్.ఎల్.బి.సి టన్నెల్ సమీపంలో హెలిబోర్న్ ఏరియల్ మాగ్నెటిక్ సర్వే ఏర్పాట్లును అయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నీటిపారుదల శాఖల్లో మూడు దశాబ్దాల సుదీర్గ విరామం అనంతరం పదోన్నతుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.పదోన్నతులు పొందిన వారికి ఈ నెల 14 న జలసౌధ లో అభినంద సభ ఏర్పాటు చేసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు విలియం అనారోగ్యంతో మృతి, ఉద్యమకారులు సంతాపం









**అల్వాల్, నవభూమి ప్రతినిధి , సెప్టెంబర్ 8:** 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు విలియం ఆదివారం అనారోగ్యంతో బొల్లారంలోని తన నివాసంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాటి మలిదశ ఉద్యమకారులు ఆయన నివాసానికి వచ్చి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి ప్రకాష్ మాట్లాడుతూ 69 ఉద్యమ కాలం నుండి మలిదశ ఉద్యమం వరకు అలుపెరుగని ఉద్యమకారుడుగా విలియం జీవితం కొనసాగిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా తన వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని వదిలి ఉద్యమం కోసం పర్సనల్ కృషి చేసిన మహా నాయకుడు అని తెలిపారు . అంతేకాకుండా క్లాక్ టవర్‌లోని అమరుల స్తూపం పునాదుల్లో 69 ఉద్యమంలో అమరులైన విద్యార్థి ఉద్యమకారుల వస్తువులను సేకరించడంలో ప్రతి అమరవీరుని ఇంటికెళ్లి వారు ఆనాడు వాడిన వస్తువులను సేకరించి స్తూపం పునాదుల్లో భద్రపరిచిన కార్యక్రమంలో విలియం పాత్ర ప్రధానమైందని ప్రకాష్ గుర్తు చేశారు.
ఏనాటికైనా తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించి తీరుతారని ప్రగాఢంగా విశ్వసించిన మహానీయుడు విలియమన్నారు. చివరి దశలో కటిక పేదరికం అనుభవిస్తూ మృతి చెందడం బాధాకరమని పలువురు నేతలు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్న తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చు ఉంటే కొంతలో కొంత ఆయనకు ప్రయోజనం చేకూరాలని పలువురు ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 69 ఉద్యమకారుడు రాందాస్, నందినిర్మల, మురుగేష్, అల్వాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ జీవకన్, స్థానిక నాయకులు పుట్నాలకృష్ణ, మంద శోభన్ బాబు, ఏ దయాకర్, పి సురేందర్ రెడ్డి, డోలి పిడి అశోక్ కుమార్ సుదీర్, అనంతుల సంతోష్, వెంకటేష్ యాదవ్, నరేష్, ముత్యాలు, రాపర్తి చంద్రశేఖర్, సీఎల్ యాదగిరి, నర్సింగరావు, జామ మహేందర్, ఆంజనేయులు, గణేష్, శ్యాం కుమార్ పాల్గొన్నారు

## భారీ వర్షాలతో చెడిపోయిన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేపట్టాలి







**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు, వీధి దీపాలు దోమల నివారణ, డ్రైనేజ్, వ్యవస్థ పాడైనందున యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని తక్షణమే పరిష్కరించాలని ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఆర్జీలు పెట్టుకున్నారు. సోమవారం మేరకు మేడ్చల్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ తొందరలోనే పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు, చంద్రయ్య ,టి కృష్ణ ,నరేందర్, స్వామి ,సదానంద్ ,వెంకటేష్, రేచల్ రాజు సౌజన్య, నరసమ్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు

## 7వ ఆల్ ఇండియా ప్రిజన్స్ డ్యూటీ మీట్ 2025ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** రేపు, మంగళవారం, ఉదయం 10 గంటలకు తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రారంభిస్తారు. దేశంలోని 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1,300 మందికి పైగా జైలు సిబ్బంది (ఇందులో 184 మంది మహిళలు) పాల్గొని 36 విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.సి.ఎస్ రామకృష్ణ రావు, హోమ్ శాఖ స్పెషల్ సి.ఎస్ రవీ గుప్త, డీజీపీ జితేందర్ లు పాల్గొనే ఈ కార్యక్రమం కవరేజికి గాను సెక్రెటేరియేట్ పబ్లిసిటీ సెల్ నుండి మంగళవారం ఉదయం 9 గంటలకు వాహనం ఏర్పాటు చేయనైనదిలి కవరేజి నిమిత్తం . ( కాంటాక్ట్ నెం. 9908611160 రామయ్య)

## ఉపాధి పథకం హామీ పరిరక్షణకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచండి

■ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఎన్.యస్.యంకు విన్నపం





**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 9 :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి పథకానికి నిధులు ఇవ్వకుండా కొత్త కొత్త షరతులను విధిస్తూ ఎత్తి వేసేందుకు కుట్ర చెస్తున్నందున గ్రామీణులకు పని హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటి చైర్మన్ కు నరెగ సంఘర్షణ మోర్చా విన్నివించింది.సోమవారంనాడు డిల్లీ లోని పార్లమెంటు హౌజ్ లో నరేగ సంఘర్షణ మోర్చా జాతీయ బృందం కేంద్ర గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ చైర్మన్ యంపి సప్తగిరి సంకర ఉలాక తో చర్చించి వినతిపత్రం సమర్పించారు. ఉపాధి హామి పథకానికి నిధులు పెంచాలని, ఉపాది హామి కూలీలకు వేతనం 800 రూపాయలను పెంచె విధంగా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ప్రతి ఆర్థిక సంవత్సరం లో ఆరు నెలల పని దినాలు పూర్తయ్యాయాని తెలంగాణ తదితర రాష్ట్రాల కు చట్టానికి విరుద్దంగా నిధులను నిలిపివేయడంతో కూలీలకు జూలై నుండి పనులు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ,చెసిన పనికి 15 రోజులలో చెల్లంచాల్సిన వేతనాలు మే మాసం నుండి చెల్లించనందున ఆలస్యపు వేతనాలకు నష్టపరిహారం చెల్లించాలని చైర్మన్ కు విన్నవించడం జరిగిందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, అధార్ బేస్డ్ వేతనాల చెల్లింపుల పద్ధతుల ద్వారా కూలీలకు ఇబ్బందులు ఎదురౌవుతున్నందున వాటిని రద్దు చేసి మస్టర్ రోల్ ద్వారా హాజరు తీసుకొవాలని కోరారు. చట్టానికి విరుద్దంగా కూలీల జాబ్ కార్డులను తొలగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పని హక్కులను కాలరాస్తుందని వివరించారు. జాతీయ, రాష్ట్రాల స్థాయిలో ఉపాధి హామి గ్యారంటీ కౌన్సిల్ లను ఏర్పాటు చేసె విధంగా ప్రభుత్వం ఒత్తిడి కొనసాగించాలని కొరారు.ఉపాధి హామి పథకాన్ని కాంగ్రెస్ అధ్వర్యంలో ని యూపిఎ ప్రభుత్వం ప్రారంభించినందున కాంగ్రెస్ అధికారం లో వున్న తెలంగాణ, కర్ణాటక, జార?ండ్ రాష్ట్రాలలో ఉపాధి హామిని సమర్ధవంతంగా అమలు చేయాలని కోరారు. పధకం లో అవినితిని ఆరికట్టి జవాబు దారితనం పెంచాలని, పశ్శిమ బెంగాల్ పనులను వెంటనే ప్రారంబించాలని కొరడం జరిగింది.ఇందుకు చైర్మన్ స్పందిస్తూ ఉపాధి హామి చట్ట స్ఫూర్తి ని కొనసాగించాలని ఇప్పటికే స్టాండింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని ,ఎప్పటికప్పుడు ఉపాధి పధకం అమలు పై చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారని డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్ తెలిపారు . చైర్మన్ ను కలిసిన వారిలో జాతీయ నరేగా మోర్చా ప్రతినిధులు ప్రొఫెసర్ రాజేందర్, ముఖేష్, నరేందర్, రాహుల్, రామ్ బేటి , కమల్, చక్రవర్తి, అనురాధ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

■ ప్రజలు సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి: జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి



**మేడ్చల్ – (నవభూమి బ్యూరో)** ప్రజాల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులనుఆదేశించారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమేపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈరోజు ప్రజావాణిలో 86 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లాఅధికారులు,అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్లో పిసిసి విస్తృత స్థాయి సమావేశం

**(1 వ పేజీ తరువాయి)** కృష్ణానదిపై నాగార్జున సాగర్ శ్రీశైలం జూరాల వంటి అన్ని ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ కృష్ణ నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టలేదు ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు అన్నారు గోదావరిపై శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ, దేవాదుల, నిజాంసాగర్ అన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టింది అన్నారు. బిఆర్ఎస్ లక్ష కోట్లతో చేపట్టిన కాలేశ్వరం కృంగిపోయింది.. అసెంబ్లీలో కాలేశ్వరం గురించి మేము మాట్లాడితే అవహేళన చేశారు, రాజకీయం అన్నారు చివరకు నేను చెప్పిందే జరిగిందని, అక్రమాలు జరిగాయని ఘోస్ కమిషన్ రిపోర్టు ఇస్తే అది చెత్త రిపోర్టు అన్నారని డిప్యూటీ సీఎం వివరించారు. కాలేశ్వరం ప్రాజెక్టులో హరీష్, సంతోష్ దోచుకున్నారని అందుకే హరీష్ కు రెండవసారి ఇరిగేషన్ శాఖ ఇవ్వలేదని కవితమ్మ చెప్పింది అంటే కాలేశ్వరంలో దోపిడీ జరిగిందని కేసీఆర్ కుటుంబ సభ్యులే ఒప్పుకుంటున్నారు, ఆ వాస్తవాలను తీసేందుకే కాలేశ్వరం అంశాన్ని సిబిఐ కి అప్పగించాం అన్నారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన అందరి లక్ష్యమని 2009లో రెండవసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు గాంధీభవంలోని ప్రకాశం హాల్లో ప్రకటించారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఈ దేశానికి అవసరం అందుకు అందరం కష్టపడి పని చేయాలి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్తకు సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, జెడ్పీ చైర్మన్ ఏదో ఒక పదవి లభిస్తుంది ఆ అవకాశం రాని వారికి పార్టీ పరంగా అవకాశం కల్పిస్తాం పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరి సమాచారం పిసిసి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి ల వద్ద ఉన్నాయని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.దశాబ్ద కాలం పాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది, విజయగర్వంతో కామారెడ్డి భారీ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కదం తొక్కలి అన్నారు.

## జీవో 99 సవరణ కోసం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన జాతీయ మాల మహానాడు ప్రతినిధులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8 :** మల్కాజిగిరి నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని జాతీయ మాల మహానాడు %-% తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాలలకు అన్యాయం జరుగుతుందని ఇందుకు సంబంధించిన జీవో 99ను సవరించాల్సిన అవసరాన్ని వివరిస్తూ, రోస్టర్ విధానంలో జరుగుతున్న అసమానతలు, ముఖ్యంగా ఎస్సీ కులాల్లోని వివిధ వర్గాలకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కు వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. జీవో 99 సవరణ ద్వారా ఎస్సీ వర్గాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రోస్టర్ విధానాన్ని పునః సమీక్షించాలని వారు కోరారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత స్థాయిలో ఈ అంశాన్ని ఉంచి, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ పరశురాములు, SC, ST (POA) ACT మెంబర్ శరణగిరి, ఆంజనేయులు, మురళి, నాగరాజు, సతీష్, తిరుపతయ్య, రాజేంద్రప్రసాద్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం: తల్లమల్ల హాసేన్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశములో గ్రూప్ త్రీ లో ఉన్న 27 మాల కులాలకు జీవో నెంబర్ 99 రోస్టర్ పాయింట్ విధానం వలన విద్యా ఉద్యోగాలలో జరుగుతున్న నష్టాన్ని సవరించి అన్ని కులాల వారికి సమన్యాయం చేయాలని విన్నవించుటకు శాసనసభ్యుల కార్యాలయాలకు వినతి పత్రాలు ఇవ్వడానికి ప్రజాస్వామ్య పద్ధతులలో వెళ్లిన మాల మహానాడు నాయకులను పోలీసు యంత్రాంగం అక్రమంగా అరెస్టు చేయటం మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వం న్యాయవాది తల్లమల్ల హాసేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు



సుభాష్ నగర్ డివిజన్లోని భవాని నగర్‌లో గణనాథుడి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి , నవభూమి/కుత్బుల్లాపూర్,

# వర్షాల వల్ల గుంతలు పడ్డ రోడ్లను, పాడైన రోడ్లను బాగు చేయండి

- ప్రజావాణిలో సిపిఐ నాయకుల డిమాండ్
- గాజుల రామారం సర్కిల్ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ధర్నా- సమస్యలు పరిష్కరించకుంటే నిరాహార దీక్ష





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 8:(నవభూమి, ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మేడ్చల్ జిల్లా పార్టీ పిలుపుమేరకు నేడు గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ఏసురత్నం లు పాల్గొని కమిషనర్ గారితో మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి కురిసిన వర్షం వల్ల సర్కిల్లో ఉన్న రోడ్లు పాడైపోయాయని అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయని వాటి వల్ల వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నారని కావున సిపిఐ నాయకత్వం ఇచ్చినటువంటి వినతి పత్రంలో రోడ్డు సమస్యలు ఉన్న దగ్గర వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా డంపింగ్ యార్డ్ దగ్గర చెత్తను బయట విసర వేయడం వల్ల జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల ప్రజలు వాసన వల్ల రోగాల గురవుతున్నారని,, జగద్గిరిగుట్టలో రోడ్డు వెడల్పు చేసి లాభం లేకుండా పోయిందని అది పార్కింగ్కోసం ఉపయోగపడుతుందని, రావి నారాయణరెడ్డి నగర్, ద్వారకా నగర్ లో నాలాను నిర్మించి నాలా చుట్టుపక్కల ఉన్న గుంతలను పూడ్చడం మర్చిపోవడం వల్ల ప్రజలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని, అక్రమంగా జి ప్లస్ 5,6,7 అంతస్తులను కడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకొని కూర్చుంటున్నారు తప్పించి వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని దీనివల్ల డ్రైనేజ్ సమస్య ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వెంటనే అటువంటి బిల్డింగ్లను సీజ్ చేయాలని దాని కోసం మున్సిపల్ అధికారులు ఒక స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ సమస్యల పైన మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కరించకపోతే వచ్చే వారం సిపిఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు సదానంద్, సాయిలు, వీరస్వామి, సహదేవరెడ్డి, కే వెంకటేష్, మండల నాయకులు దుర్గయ్య, యాదయ్య, ఇమామ్,ప్రభాకర్, శ్రీనివాస్ చారి,జంబు,ఆశప్ప,రాజకుమార్,యాదగిరి పూర్ణచందర్ లు పాల్గొన్నారు.

## సూరారం రాజీవ్ గృహ కల్పలో సమస్యలు పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ కార్యాలయం లో స్థానికులతో కలిసి ఉప కమిషనర్ నరసింహను కలిసి వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప 109 బ్లాక్ లో నివాసముంటున్న ప్రజలు పలు సమస్యలపై నిన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు ని బిఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ని నిన్న కలిసి వారి యొక్క సమస్యని విన్నపించిన నేపథ్యంలో ఈ రోజు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నివాసులతో వెళ్లి వినతి పత్రం అందజేయడం జరిగింది. అక్కడ ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని వారిని కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడున్న సమస్య పరిష్కారం అయ్యేటట్టు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అక్కడ మెజార్టీ ప్రజలు కోరుకున్న విధంగా సమస్యలు పరిష్కరించాలని ఉప కమిషనర్ ని గుబ్బల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప 109 నివాసులు డి. శ్రీనివాసరావు , టి శ్రీనివాస్, కాళీ, రవి, పి. శ్రీనివాస్, అనిల్, రమేష్, కృష్ణ, ఉమేష్ నారాయణ, శంకర్, మహిళలు నాగమణి, యాదమ్మ, అరుణ, పావని, దమయంతి, అనిత, తదితరులు పాల్గొన్నారు. కాగా, అక్రమ నిర్మాణాలు, శానిటేషన్ తదితర సమస్యలపై ఆరా కాలనీవాసులు, సంక్షేమ సంఘాలు నాయకులు ఫిర్యాదు చేశారు.

## ఐక్యతకు ప్రతీక వినాయక శోభాయాత్ర

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ పైప్ లైన్ రోడ్డు లో జై భవానీ టెంట్హౌస్ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా ఈరోజు సాయంత్రం నిర్వహించిన వినాయక శోభాయాత్ర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గజాననుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక శోభాయాత్ర ఐక్యతకు ప్రతీక అని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, డివిజన్ గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, నిర్వాహకులు రమేష్, రాములు, కేసర్, రాము, యూ.నరేష్, వెంకటేష్, ఉపేందర్, నరేష్, శేఖర్, రోహిత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు న్యాయం చేయాలి : కలెక్టరేట్ ముట్టడి








**మేడ్చల్ - (నవభూమి బ్యూరో)(ప్రతినిధి)** ఘట్కేసర్ మండలం ఎదులబాద్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం చెరువులో పెద్ద ఎత్తున చాపలు చనిపోవడం జరిగింది. నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తు మేడ్చల్ పీషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజ్ ఆధ్వర్యం లో1000 మందితో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడించారు. మత్యకారులు దానిపై ఆధారపడి జీవిస్తారన్నారు. కలెక్టర్ స్పందించి వారికి నష్టం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ను ముట్టడలోమత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కంపు కొడుతున్న ఎంఎన్ రెడ్డి నగర్

### పట్టించుకోని శానిటేషన్ అధికారులు

### స్పందించిన డిప్యూటి కమిషనర్ నర్సింహ

### చెత్త తొలగించిన శానిటేషన్ సిబ్బంది

### నవభూమి వార్తకు స్పందన



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎంఎన్ రెడ్డి నగర్ లోని కాలనీలో చెత్త పేరుకుపోయి, వారాలు గుడుస్తున్న పట్టించుకోక పోవడం తో కాలనీలోని చేత్త కుప్పల చూసి, పరిస్దితి ఇలా ఉంటే ఏమిటని కాలనీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి శానిటేషన్ అధికారులను, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన డిప్యూటి కమిషనర్ నర్సింహా శానిటేషన్ సిబ్బంది రప్పించి దగ్గరుండి చేత్తో కుప్పలను తరలించారు

# యూరియా పంపిణీని పరిశీలించిన జెడిఏ, ఏడిఏలు

### జిల్లాలో యూరియా కొరత లేదని స్పష్టీకరణ

**కామేపల్లి,నవభూమి, సెప్టెంబర్ 8** జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్ల య్య,ఖమ్మం సహాయ వ్యవసాయ సంచా లకులు కొంగర వెంకటేశ్వరరావు సోమవారంకామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి సొసైటీ, కొండాయిగూడెం సొసైటీలను సందర్శించి రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా తాత్కాలికంగా పొన్నెకల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన యూరియా సేల్ కౌంటర్ ను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.యూరియాని దఫ దఫాలుగా వాడుకోవాలని, నానో యూరియా,నానో డి.ఏ.పి లను పిచికారి చేయా లని కోరారు.

# వికలాంగులకు, వృద్ధులకు పెన్షను ప్రభుత్వం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తు ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

- మద్దతు ప్రకటించిన బిజెపి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి
- 9న రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్‌తో భేటీ





**మేడ్చల్- సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ ఔషాపూర్ గ్రామంలో రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రేపు ఉదయం 7:00 గంటల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర నుండి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి రైతు రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేసేందుకు వెళ్లడం జరుగుతుంది . ఉమ్మడి మండలంలో ఉన్న ప్రతి ఒక్క రైతు రుణమాఫీ సాధన సమితి సంఘంనికి సహకరించి హాజరు కాగలరని మనవి చేస్తున్నారు ప్రభుత్వాలు పాలకులు మారిన అర్హులైన వృద్ధులు వికలాంగులు వితంతు మహిళలకు ఇస్తామన్నా ఆసరా పెన్షన్ లో మంజూరు చేయకపోవడం ప్రభుత్వాల కుటిల నీతికి నిదర్శనం అని విమర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని అంశంపై మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఈ వర్గాల ప్రజలు కేవలం ఓట్లు వేసే మరబొమ్మలుగాపరిగణిస్తున్న గత బారాస ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వారికి మొండి చేయు చూపడం భావ్యం కాదు అని ఇప్పటికైనా వెంటనే వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు

# 9న దుండిగల్ యాంటిరేబిస్ ఉచిత టీకాలు - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ నందు 2659 వీధి కుక్కలను గుర్తించడం జరిగింది. బ్లూ క్రాస్సొసైటీవారిభాగస్వామ్యంతో ఇప్పటివరకు1874 వీధి కుక్కలకు స్టెరైజేషన్ యాంటీ రేబీస్ టీకాలు వేయించడం జరిగింది, బ్లూ క్రాస్ సొసైటీ వారు ప్రతివారం అన్ని వార్డులలో తిరిగి వీధి కుక్కలను పట్టుకొని స్టెరైజేషన్ టీకాలు వేయించడం జరుగుతుంది, అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి వీధి కుక్కలకు పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది ఈ క్యాంపు నందు అన్ని కుక్కలకు ఉచితంగా టీకాలు వేస్తారు, రేపు అనగా 09.09.2025 దుండిగల్ వార్డ్ ఆఫీసు నందు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ క్యాంపునిర్వహిస్తున్నారు కావున మీరు పెంచుకునే కుక్కలున్న లేక వీధి కుక్కలకు ఉచితంగా వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుంది, ఈఅవకాశాన్నిఅందరూఉపయోగించుకోగలరని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు, చిన్నపిల్లలను వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, పిల్లల ఉన్న తల్లి కుక్కల వద్దకు వెళ్లకూడదని, సూచించినారు, అదేవిధంగా జంతు ప్రేమికులు కుక్కలకు ఆహారం, నీరు ఇచ్చే విషయంలో జన సంచారాలు లేని ఏరియాలో పెట్టాలని తెలిపారు, వీధి కుక్కలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 8885343470, 7995824443, నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సూచించినారు, ఈ కార్యక్రమంలో







బ్లూ కాస్ సొసైటీ వారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# టీపీసీసీ చీఫ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు

**మేడ్చల్ - సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్‌యాదవ్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు నర్సారెడ్డి భూపతిరెడ్డి పరమేశ్వర్‌రెడ్డి , వజ్రేష్‌యాదవ్ పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో సమన్వయం చేసుకుంటూ పార్టీ ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ జెండా ఎగురవేస్తారని ధీమా వ్యక్తం చేసారు.



# హఫీజ్ పేట్ డివిజన్ సమస్యల మయం

## ■ బీజేపీ నేత బోయిని మహేష్ యాదవ్






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 8:** అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించకుంటే ప్రజా ఉద్యమం తప్పదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ హెచ్చరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, కాలనీలవాసులతో కలిసి చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ మొత్తం సమస్యల మయమైందని, పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, రెండేళ్ల క్రితం ప్రారంభమైన స్మశానవాటిక పనులు ఇంకా పూర్తి కాకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వర్షాకాలంలో అనేక ప్రాంతాలు వరద నీటి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనానికి మదీనగూడ ప్రాంతంలో ప్రత్యేక కొలను లేకపోవడం వల్ల మహిళలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. మదీనాగూడ ఈర్ల చెరువులో వెంటనే కొలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికారులు సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్, సురేష్ కురుమ, శివ ముదిరాజ్, దేవేందర్ దాస్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి

## ■ మాజీ కౌన్సిలర్ దివిడి గీతా వేణుగోపాల్ రెడ్డి
## ■ పదోన్నతిపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం





**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 8 (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మాజీ కౌన్సిలర్ దివిడి గీతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పదోన్నతిపై ఇతర పాఠశాలలకు వెళ్లిన తట్టి అన్నారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూప్ సింగ్, వసంత లక్ష్మీ లతో పాటు ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం గా బాచారం ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వచ్చిన డి విశ్వ ప్రసాద్ లను సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దివిడి గీతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, సమ సమాజ స్థాపనలో వారి కృషి కీలకమని చెప్పారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు వంద శాతం పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా హాజరవుతారని చెప్పారు.
విద్యార్థులు ఇంటిలో కంటే పాఠశాలలోనే ఎకువ సమయం గడుపుతారని తద్వారా గురువుతో అనుబంధం పెరుగుతుందన్నారు. గురువుల సూచనలు పాటించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, రంగారెడ్డి రజిని కాంత్ రెడ్డి, పావని, దివ్య, అభినవ్ రెడ్డి, భ్రమర తేజ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

## ■ కుటుంబ సమస్యలే కారణం మా ?



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8 :** కుటుంబ సమస్యలపై భర్తతో గొడవపడి ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన బాలానగర్‌లో చోటుచేసుకుంది. ఈ మేరకు బాధితురాలి భర్త అసిత్ కుమార్ పాత్రా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషా రాష్ట్రం, కేంద్రపడా జిల్లాకు చెందిన అసిత్ కుమార్ పాత్రా ప్రస్తుతం బాలానగర్ వినాయక నగర్‌లో నివాసముంటున్నాడు. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న అసిత్ భార్య శుభాస్మితా పాత్రా (25) కూడా ప్రైవేటు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కాగా గత కొంతకాలంగా కుటుంబ సమస్యల కారణంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన గొడవ అనంతరం శుభాస్మితా పాఠశాలకు వెళ్లినట్లు తెలిపారు. అయితే, ఆ తర్వాత ఆమె ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారని, ఆమె ఆచూకీ తెలియడం లేదని అసిత్ పాత్రా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శుభాస్మితా ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆమె గురించి ఏమైనా సమాచారం తెలిస్తే 8143734038 నంబరుకు లేదా బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# కెకెఎం ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌కు నాగమల్లే శ్రీ సిద్ధి పీఠం ఆహ్వానం



**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నాకులేశ్వరిదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే కోటి దీపోత్సవ కార్యక్రమానికి కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానించడం జరిగిందిఈ కార్యక్రమంలో నందు పంతులు లలిత్ రాజు , నరసింహ ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు

# 9, 10 తేదీల్లో తాగునీటి సరఫరా నిలిపివేత: వాటర్ వర్క్స్ జిఎం మాదవి

**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్8:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్‌కు తాగునీరు అందించే గోదావరి ఫేస్-1 ప్రాజెక్ట్ పైపులైన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 9, 10 తేదీల్లో కుత్బుల్లాపూర్ డివిజన్ వ్యాప్తంగా తాగునీటి సరఫరా నిలిపి వేయబడుతుందని జీఎం మాధవి తెలిపారు.మూర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్ల వద్ద ఉన్న 3000 ఎం.ఎం. డయా పంపింగ్ మెయిన్ పైపులైన్‌లో వాల్వుల మరమ్మతు పనుల కోసం సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల నుండి 10వ తేదీ ఉదయం 11 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోతుందని వెల్లడించారు.ఈ కారణంగా జగద్గిరిగుట్ట, షాపూర్నగర్, సూరారం, జీడిమెట్ల, అల్వాల్ రిజర్వాయర్ల పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలు, అలాగే బల్క్ సప్లై వినియోగదారులు తాగునీటి సరఫరా పొందలేరని పేర్కొన్నారు.వినియోగదారులు ముందస్తుగా ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు. మరమ్మతులు పూర్తైన వెంటనే 11వ తేదీ సాయంత్రం వరకు నీటి సరఫరా పునరుద్ధరించే అవకాశం ఉందని తెలిపారు.

# రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్ సిపి నాయకులు సాయంకాలం గోపాల్





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 8:(నవభూమి ప్రతినిధి)** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వైయస్సార్సీపి నాయకులు సాతాల గోపాల్ తదితరులు కలిశారు

# అదృశ్యమైన వివాహిత

## పోలీసులకు పిర్యాదు చేసిన భర్త



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8 :** భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా ఓ వివాహిత ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాలానగర్, రాజు కాలనీ, లయన్స్ క్లబ్ సమీపంలో నివాసముండే మల వెంకటేష్‌కు, సదాశివ పాఠశాలలో ప్రైవేటు టీచర్‌గా పనిచేస్తున్న అనూష (20)తో వివాహమైంది. ఈ క్రమంలో, ఇటీవల వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో కోపంతో అనూష ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని వెంకటేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్య ఆచూకీ తెలియజేయాలని కోరారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనూష ఆచూకీ తెలిసిన వారు 9515106541 లేదా బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.